కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 14 మే 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## మిర్చి ధర ప్రకటన ఓ సరికొత్త మోసం



3

### రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన

# రెండు రోజుల్లో పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్**

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా లో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు మరియు జల్ సంచయ్ జన్ భాగి దారి అమలు పై ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫిడెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన వారి జాబిత రూపొందించాలన్నారు. పరిశీలన పూర్తి అయిన దరఖాస్తులను ట్రైబల్, ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనారిటీ కార్పొరేషన్ వారీగా విభజించాలన్నారు. విభజించిన దరఖాస్తులను బ్యాంక్ అధికారుల పరిశీలన నిమిత్తం అందించాలన్నారు.రాజీవ్ యువ వికాసం అర్హుల జాబితా లో ఒంటరి మహిళలు, వితంతువులు మరియు దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం మండల ప్రత్యేక అధికారులు జాబితాను బ్యాంకు అధికారులకు అందించాలన్నారు. బ్యాంకర్ల సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు, పట్టాదారు పాస్ పుస్తకం, సదరం సర్టిఫికెట్ తదితర ధ్రువపత్రాలను తప్పనిసరిగా పరిశీలించి, దరఖాస్తుదారుల యొక్క సిబిల్ స్కోర్ ఆధారంగా మిగతా 2లో..



## కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది

- మతోన్మాదం, ఉగ్రవాదం సమాజ పురోగతికి విఘాతం
- సంపదలో వ్యత్యాసాలు వున్నంతకాలం కమ్యూనిస్టు ఉంటుంది
- ప్రజాపోరాటాలతోనే పార్టీ విస్తరణ సాధ్యం
- ప్రతి గ్రామం, వాడలో సీపీఐ వందేళ్ల జెండా ఎగరాలి
- జిల్లా సమితి సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

4



## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



- తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

3

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

2

- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



## ఎంపీ రవిచంద్ర మాతృమూర్తి వెంకటనర్సమ్మకు ఘన నివాళులు







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాతృమూర్తి వెంకటనర్సమ్మకు తన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. వెంకటనర్సమ్మ 11వ వర్థంతి (తద్దినం) సందర్భంగా స్వగ్రామం ఇనుగుర్తిలో మంగళవారం ఆమె కుమారులు కిషన్, దేవేందర్, రవిచంద్ర, వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు చేసి పిండ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వద్దిరాజు సోదరులు తమ తల్లిదండ్రులు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం నెలకొల్పిన స్మృతివనాన్ని సందర్శించి కుటుంబ సభ్యులతో కలిసి వారి విగ్రహాలకు పూలుజల్లి, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళు లర్పించారు, గత స్మృతులను నెమరు వేసుకున్నారు. స్మృతివనాన్ని వద్దిరాజు కమలమ్మ, వద్దిరాజు కిషన్-శశిరేఖ,వద్దిరాజు దేవేందర్ -ఇందిర, వద్దిరాజు రవిచంద్ర -విజయలక్ష్మి, వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, వద్దిరాజు మోహన్ -వాసవి, వద్దిరాజు వెంకటేశ్వర్లు(పోలీస్) -పద్మ,వద్దిరాజు శ్రీనివాస్, వద్దిరాజు నాగరాజు, వద్దిరాజు శ్రీనివాస్ (గడ్డి), శీలం సత్యనారాయణ -లక్ష్మి, సంగిశెట్టి సోమయ్య, సంగిశెట్టి శంకర్, సంగిశెట్టి ప్రభాకర్,ఆకుల గాంధీ,ఆకుతోట ఆదినారాయణ,వనం నాగయ్య తదితరులు సందర్శించి నారాయణ-వెంకటనర్సమ్మ విగ్రహాలకు పూలుజల్లి ఘనంగా నివాళుల ర్పించారు. తమ తల్లి తద్దినం (వర్థంతి) సందర్భంగా వద్దిరాజు సోదరులు పలువురు బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు,కొంత నగదు అందజేసి గౌరవించారు,సుమారు 1,000 మంది పేదలకు అన్నదానం చేశారు.

## చిరకాల మిత్రునికి ఆత్మీయ అభినందన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

చిరకాల మిత్రుడు, తెలంగాణా ఉద్యమంలో చురుకైనా భూమిక నిర్వర్తించి పత్రికారంగంలో తనదైన ముద్రవేసిన పి వి శ్రీనివాస్ అన్నను తెలంగాణా ప్రభుత్వం ఆర్ టి ఐ కమీషనర్ నియమించింది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సెక్రటరెట్ లో ఆయన్ను యూనియన్ భాద్యులు, మిత్రులతో ఈరోజు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పీవీ అన్నను బొకేతో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ జి ఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి కొణిదెణ శ్రీనివాస్, టి జి ఓస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, జడ్ ఎస్ జయపాల్, కరంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

అర్హులను ఎంపిక చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన యూనిట్ల కేటాయింపుఉంటుందని, గ్రామంలో ఒక యూనిట్ కు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, ఆ కార్పొరేషన్ల అధికారులను ఆదేశించారు. గ్రామం, మండల మరియు మున్సిపల్ స్థాయి లో వచ్చిన దరఖాస్తులు 50,000 నుండి 5 లక్షల వరకు విడివిడిగా నివేదికలు అందించా లన్నారు. మండల కమిటీ నుంచి వచ్చిన జాబితా అనంతరం మే 21 నుండి 30 వరకు జిల్లా స్థాయి కమిటీ పరిశీలన తరువాత అర్హులైన వారికి ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న మంజూరు పత్రాలు అందజేయు విధంగా ప్రణాళికల రూపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గం లో 3500 ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక చేసి ఉన్నారని మిగిలిన గ్రామపంచాయతీలలో లబ్ధిదారుల అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్ల కు అందజేసి వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మరియు పంచాయతీ సెక్రటరీల తో సమన్వయం పరచుకొని ఉన్న జాబితాలో పేదల్లో నిరుపేద వారిని గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి పేర్లు కూడా జత పరిచి అర్హుల జాబితా తయారు చేసి స్థానిక శాసనసభ్యులు సహకారంతో జాబితా రూపొందించాలని అన్నారు. జెల్ సంచయ్ జెన్ భాగి దారి అమలులో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రాబోయే వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టు ను ఒడిసిపట్టే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. చేపట్టిన ప్రతి ఇంకుడు గుంత ఫోటోలను జె ఎస్ జె బి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, దేశంలో ఇంకుడు గుంతల నిర్మాణంలో మన జిల్లా మొదట స్థానానికి చెరువులో ఉందని, మొదటి స్థానం పొందిన వారికి రెండు కోట్ల రూపాయల బహుమానం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా ఫామ్ పౌండ్స్ కూడా పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతున్నామని నిన్న ఒక్కరోజే 230 పామ్ పౌండ్స్ కి మార్కింగ్ చేయడం జరిగిందన్నారు. రాబోయే వర్షాకాలంలో ఏ ప్రభుత్వ కార్యాలయాల్లో, అంగన్వాడి కేంద్రాల్లో, వసతి గృహాల్లో ఎక్కడ కూడా వర్షపు నీరు నిలవకుండా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- **అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**

**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్**





ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి అని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం లక్ష్మీదేవి పల్లి మండలం అని శెట్టిపల్లి మరియు పాల్వంచ మండలం రెడ్డిగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫర శాఖ అధికారుల తో కలిసి సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. త్రాగునీరు టెంట్, తూకపు, తేమ యంత్రాలు, గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ లు, అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి తిరుగు పండుగకు ఎంపీ వద్దిరాజు హాజరు

**తొర్రూరు, కెరటం న్యూస్ ప్రతినిధి**





తొర్రూర్ మునిసిపాలిటీలోని టీక్యా,ఎర్రసోమ్లా తండాలలో మంగళవారం దుర్గమ్మ తల్లి తిరుగు పండుగ ఘనంగా జరిగింది.మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకుడు గూగుల్ శంకర్ ఆహ్వానం మేరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిరిజనులు ఎంతో ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకొనే ఇలాంటి పండుగలు మానవ సంబంధాలను మరింత పెంచుతాయని,ప్రేమను పంచుతాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు. శంకర్ నివాసంలో ఈ పండుగ సంబరాలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఎంపీ వద్దిరాజు అన్నారు.ఈ సందర్భంగా బీ ఆర్ఎస్ తొర్రూరు మండల శాఖ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ జేడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, పట్టణ శాఖ అధ్యక్షులు రామిని శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ , ఫ్లోర్ లీడర్స్ ఎన్నమ నేని శ్రీనివాసరావు, నాయకులు కర్నే నాగరాజు, పేర్లజంపా సింగిల్ విండో డైరెక్టర్ జనార్దన్ రాజు , మాజీ సర్పంచ్ విజయకుమార్, నాయకులు గుంజి రవి యాకూబ్, అశోక్ తదితర ప్రముఖులు,శంకర్ కుటుంబ సభ్యులు,స్థానికులు పాల్గొన్నారు.

# మిర్చి ధర ప్రకటన ఓ సరికొత్త మోసం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం మార్కెట్ జోక్యం పథకం లో భాగంగా తెలంగాణ మిర్చి ధర క్వింటా రూ 10374 ప్రకటించడం మోసపూరిత చర్య తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. తెలంగాణ మిర్చి రైతులకు కేంద్ర ప్రభుత్వం మార్కెట్ జోక్యం పథకాన్ని వర్తింప చేసేందుకు ప్రకటించిన క్వింటాకు రూ 10374 మోసపూరిత చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు, మంగళవారం ముదిగొండ రాఘవ పురం, వెంకటాపురం గ్రామాల్లో మాజీ సర్పంచ్ భట్టు పురుషోత్తం,కందుల భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన మరింతగా రైతులను నష్టపరిచే విధంగా ఉందని అన్నారు.ఏప్రియల్ 4 కిషన్ రెడ్డి లేఖ కు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ స్పందన నేల రోజుల తర్వాత వచ్చిన రైతులకు ఉపయోగం లేదని తెలంగాణ రాష్ట్రం లో ఖమ్మం కేంద్రంలో మిర్చి బోర్డు



ఏర్పాటు చేయాలి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని రైతులు ఉద్యమం చేస్తే ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు, ప్రస్తుతం ప్రకటించిన ధర 10374 కంటే తక్కువ ధర రైతులు కు వచ్చిన సమయంలో కూడా నేరుగా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మొదటి బ్యాలెన్స్ డబ్బు చెల్లించే విధంగా నిర్ణయం చేసింది అని ఇది మిర్చి రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు, మిర్చిని పండించేందుకు అయిన ఖర్చు కంటే మార్కెట్ ధర తక్కువ ఉన్నప్పుడు ఈ పథకం లబ్ధి చేకూరుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నటం హాస్యాస్పదం అని అన్నారు, గత ఐదు సంవత్సరాలుగా మిర్చి ఎర్రనల్లి నల్ల నల్లి, వేరు కుళ్ళు డు వైరస్ తో దిగుబడి ఘన నీయం గా తగ్గి మిర్చి క్వింటాకు దిగుబడి ఖర్చు రూ 18వేల రూపాయలు ఉంటే నుంచి 20 వేల రూపాయలు ఉందని నిజం గా మిర్చి రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలనే ఉద్దేశం ఉంటే కనీస మద్దతు ధర క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మార్కెట్ జోక్య పథకం లో భాగంగా నిర్ణయం చేసి ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ హార్తల్ లో కార్మికులు, రైతులు విజయవంతం చేయాలని కోరారు ,ఈ సదస్సులో రాయల శ్రీనివాసరావు, వేల్పుల భద్రయ్య, మెట్టల సతీష్, రైతు సంఘం ముదిగొండ అధ్యక్ష కార్యదర్శులు చింతల పెద్ద వెంకటేశ్వర్లు , బుర్ర ధర్మయ్య చిన్నబోయిన వెంకన్న, బుర్ర వెంకన్న,శెట్టిబోయిన వెంకటేశ్వర్లు, గొట్టుముక్కల దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

- **తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు**
- **భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం రావినూతల, రాపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త



చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారుల కు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రావినూతల గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 122, రాపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 144 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పాప కావాలంటే...

# 30 రోజులలోగా ఆధారాలతో సంప్రదించాలి

- **జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాంగోపాల్ రెడ్డి**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

చిత్రంలో చూపిస్తున్న పాప కావాలి అనుకుంటే తల్లితండ్రులు సంబంధిత ఆధారాలతో 30 రోజులలోగా సంప్రదించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రచురించబడిన ఫోటోలోని 8 నెలల పాప జిల్లా సంక్షేమ అధికారి, మహిళ శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం శిశు గృహ కేంద్రంలో ఉందని, పాపకు జన్మనిచ్చిన తల్లితండ్రులు సరైన సాక్ష్యాధారాలతో వార్త ప్రచురించిన 30 రోజులలోగా జిల్లా సంక్షేమ అధికారిని సంప్రదించాలని తెలిపారు. పాప తల్లితండ్రులు 30 రోజుల లోపు సంప్రదించని పక్షంలో పాపని అనాధగా ప్రకటించి, ప్రభుత్వంచే నిర్దేశించిన నియమ, నిబంధనల ప్రకారం దత్తతకు ఇవ్వడం జరుగుతుందని, దత్తతకు ఆసక్తి గలవారు https://cara.wcd.gov.in లో రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జోగుపర్తి కుటుంబానికి మాజీ ఎంపీ నామ, సండ్ర పరామర్శ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పాలేరు నియోజకవర్గం, తిరుమలయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జోగుపర్తి వెంకటేశ్వర్లు సోదరుడు ప్రసాద్ సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లు మంగళవారం గ్రామం లోని వారి నివాసానికి వెళ్లి ప్రసాద్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ప్రసాద్ ఆత్మకి శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నామ వెంట తాళ్లూరి జీవన్ కుమార్, తిరుమలయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, డిసిసిబి డైరెక్టర్ చావా వేణు, కొండబాల వెంకన్న, బెల్లం వేణుగోపాల్, మల్లిడు వెంకన్న, ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, మాజీ సర్పంచ్ మంచా నాయక్, మైనార్టీ నాయకుడు ఎస్ కే చందు, మనుకొండ రాజా, వాలూరి దామోదర్, గుడిపూడి రాజా, వాలూరి మోహన్ రావు, మోరంపూడి ప్రసాద్ రావు, గొర్రేటి మాధవరావు, కొండబాల కరుణాకర్, పాల్వంచ రాజేష్, సుతాగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు చేయూత



**ఇనుగుర్తి, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా, ఇనుగుర్తికి చెందిన కుంచాల పుల్లయ్య కుమారుడు లక్ష్మణ్ రాజ్ బ్రెయిన్ సర్జరీ కోసం అవసరమైన 2 లక్షల రూపాయల ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ని ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. ఆయన అనారోగ్యానికి గురైనట్లు తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా డైరెక్టర్ డాక్టర్ బీరప్పకు ఫోన్ చేసి చెప్పారు.బీరప్ప సూచనతో ఎంపీ రవిచంద్ర 2 లక్షల రూపాయల ఎల్వోసీ మంజూరు చేయించి తన పీఏ ధనుంజయ్ ద్వారా అందుకు సంబంధించిన పత్రాన్ని మంగళవారం లక్ష్మణ్ రాజు భార్య జ్యోతికి అందజేశారు.

## నేడు సిపిఐ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయం ముట్టడి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో కార్పోరేషన్ కార్యాలయం ముట్టడి చేయనున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా తెలిపారు. ఖమ్మం నగరం దశాబ్ద కాలంలో బాగా విస్తరించిందని విస్తరణకు తగిన రీతిలో నగరం – అభివృద్ధి జరగలేదన్నారు. శివారు గ్రామాలు సహా పలు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన జరగలేదని జానిమియా – తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సైతం వివక్ష జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు –సంబంధించి అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల సమస్యకు తక్షణమే –పరిష్కారం చూపుతూ కొత్త కార్డులను విడుదల చేయాలని ఆయన కోరారు. త్రాగునీరు సహా నగర సమస్యల –పరిష్కారం కోరుతూ జరిగే ముట్టడి కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జానిమియా కోరారు.

## కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది

- మతోన్మాదం, ఉగ్రవాదం సమాజ పురోగతికి విఘాతం
- సంపదలో వ్యత్యాసాలు వున్నంతకాలం కమ్యూనిస్టు ఉంటుంది
- ప్రజాపోరాటాలతోనే పార్టీ విస్తరణ సాధ్యం
- ప్రతి గ్రామం, వాడలో సీపీఐ వందేళ్ల జెండా ఎగరాలి
- జిల్లా సమితి సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, మే13(కెరటం న్యూస్)**

జాతీయ స్థాయిలో కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది, ఇది పేదవర్గాలు, కార్మికులు, కర్షకుల అభ్యున్నతికి మలిచే భాధ్యతను సీపీఐ స్వీకరిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోనే తాటపల్లి రెసిడెన్సీలో మంగళవారం జరిగిన సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.



న్యాయాధిపతులు మొదలు బూర్జువా పార్టీలు, మతోన్మాదులు సైతం కమ్యూనిస్టు భావజాల ప్రకటనలు, ప్రసంగాలు చేయని తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. మతోన్మాదం, ఉగ్రవాదం రెండు సమాజ పురోభివృద్ధికి విఘాతమని, ఈ రెండు అంతమైతేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సిందూర్ యుద్ధంపై సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ చేసిన వ్యాఖ్యలపై గగ్గోలుపెట్టిన కాశాయిముఖా ట్రంప్ సూచనతో యుద్ధం ఆపేస్తే నోరు మెదపరెందుకని ప్రశ్నించారు. దేశ పాలన ట్రంప్ కనుసన్నల్లో నడుస్తోందని ఆరోపించారు. పెహల్గాం యాత్రికుల చావు, ఉగ్రదాడిని ఎన్నికల్లో సీట్లు పెంచుకోవడానికి మాత్రమే మోడీ ఉపయోగించుకున్నాడని, దేశంపై ప్రేమ కాదన్నారు. దోపిడీ వర్గాలు వున్నంతకాలం, సంపదలో వ్యత్యాసాలు వున్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని పునరుద్ఘాటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను



గుర్తించి వాటి పరిస్కారంకోసం ప్రజాపోరాటాలు నిర్మించడం ద్వారానే పార్టీ విస్తరణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల్లో అడుగిడిన సందర్భంగా ప్రతి గ్రామంలో, బస్తీలో సీపీఐ వందేళ్ల జెండా ఎగిరే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ రెండు నెలల్లో శాఖా, మండల మహాసభలు పూర్తి చేసుకొని జిల్లా, రాష్ట్ర మహాసభలకు సిద్ధం కావాలని సూచించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలని కోరారు. మిరియాల రంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సరెడ్డి పుల్లారెడ్డి, కె సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్ డి సలీం, కామటం వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్ర కుమార్, దేవరకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## రైతు సంఘాల ఆధ్వర్యంలో వినతి





**ముదిగొండ కెరటం న్యూస్ ప్రతినిధి**

అఖిలపక్ష రైతు సంఘం తెలంగాణ రైతు సంఘం కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్ష రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈనెల 20వ తారీకున జరుగుతున్న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం ఎమ్మార్వో ఎంపీడీవో ఆఫీసులకు నోటీసులు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుర్గి కృష్ణ టిఆర్ఎస్ రైతు సంఘం జిల్లా నాయకులు ఆంతోటి అచ్చయ్య మల్లెంపాటి శ్రీనివాసరావు కిసాన్ సెల్లు మండల అధ్యక్షులు వరికోలు సైదులు యూత్ కాంగ్రెస్ నాయకులు గాడేపల్లి రవి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాధావత్ శ్రీనివాస్ సిపిఐ జిల్లా నాయకురాలు ఏపూరి లతా దేవి తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సకినాల శ్రీనివాస్ మంగీలాల్ మల్లంపాటి శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు గ్రామీణ బంధుని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి

**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

కార్మిక, కర్షక, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చింతకాని మండల పార్టీ కార్యాలయంలో మార్గం శ్రీను అధ్యక్షతన జరిగిన పార్టీ మండల సమితి సమావేశంలో జితేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తయినప్పటికీ రైతాంగ, కార్మికవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు. భారత్




వెలిగిపోతుందని మోడీ మోసపూరిత నినాదాలు ఇచ్చి నాఏమీ వరగలేదన్నారు. ప్రపంచంలో 125 దేశాల్లో భారత్ 111వ స్థానంలో ఉందన్నారు. బీజేపీ మతం పేరుతో దేశ సమగ్రతను దెబ్బతీస్తూ అబద్దపు ప్రచారం చేస్తుందన్నారు. ఉగ్రవాదం దేశానికి పెను ప్రమాదం అని అది ఏ రూపంలో ఉన్నా తుద ముట్టించాల్సిందేనన్నారు.కమ్యునిస్టు పార్టీ లేకుంటే హక్కులు సాధించబడేవి కావని యువజన విద్యార్థి, కార్మిక, కర్షక, మహిళా హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నిరంతరం పోరాడుతుందన్నారు. అన్ని గ్రామ,ప్రజా సంఘాల శాఖా సమావేశాలు పూర్తి చేసి త్వరలో మండల మహానభ నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, మండ లకార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు, జిల్లా సమితి సభ్యులు కూచిపుడి రవి, రాసాల మోహన్ రావు, మండల సహాయ కార్యదర్శులు దూసరి గోపాలరావు, అబ్బూరి మహేష్, నాయకులు అమర్లపుడి వెంకన్న, బొడ్డు కొండలరావు, తూములూరి రంగయ్య, శీను, ఏపూరి నర్సయ్య, చాట్ల బాబు, కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ ప్రముఖులకు మంగళవారం రాత్రి ఆత్మీయ విందునిచ్చారు. పార్టీ రజతోత్సవాల సందర్భంగా హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27వతేదీ భారీ బహిరంగ సభ జరిగిన విషయం తెలిసిందే. దీని ఏర్పాటులో రేయింబవళ్లు నిమగ్నమై దిగ్విజయం చేయడంలో ముఖ్య పాత్ర పోషించిన నాయకులను బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు,మాజీ మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా ఆహ్వానించి ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య, మాజీ మంత్రులు డీ.ఎస్.రెడ్యానాయక్, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ మాజీ



చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, మాలోతు కవిత, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, వివిధ కార్పోరేషన్ల మాజీ ఛైర్మన్లు, నాయకులు ఈ విందు కు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు పుష్పగుచ్ఛమిచ్చి కేటీఆర్ కు స్వాగతం చెప్పారు,సభను విజయవంతం చేసినందుకు గాను వారిని ఆయన అభినందించారు.